నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 8 నవంబర్ 2023 WEDNESDAY, NOVEMBER 8, 2023 | BHADRADRI KOTHAGUDEM | పేజీలు PAGES : 12


ఓటమి భయంతోనే

# నాపై తుమ్మల దిగజారుడు వ్యాఖ్యలు

- ఆయన గౌరవప్రదంగా మాట్లాడలేకపోతున్నారు
- నాపై బట్ట కాల్చి మీద వేస్తానంటే.. ఊరుకునేది లేదు
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్

8వ పేజీలో



మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



పార్టీలో చేరిన వారితో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

## బీఆర్ఎస్‌కు మూడోసారి పట్టం కట్టండి

పినపాక నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి బాధ్యత నాదే..
కరకగూడెం ప్రచారంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
ఆయా గ్రామాల్లో పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరికలు..

వివరాలు 08లో..

## ఊపందుకున్న నామినేషన్ల పర్వం

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 25 దాఖలు
- జోరుగా స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లు

IV లో..

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి 'హస్త'వ్యస్తంగా మారింది. శాసనసభ అభ్యర్థుల టికెట్ల కేటాయింపు కుమ్ములాటలు, తిరుగుబాట్లు, తిట్ల పురాణాలకు దారితీసింది. కష్టాల్లోనూ ఏళ్లుగా పార్టీనే నమ్ముకొని జెండా మోస్తే.. కార్యకర్తలకు అండగా నిలిస్తే.. టికెట్లు మరొకరికి కేటాయించడం సబబు కాదంటూ పార్టీ అగ్రనేతల తీరుపై మండిపడ్డారు. టికెట్ ఆశించి భంగపడిన నేతల అనుచరులు ఆగ్రహంతో ఊగిపోతూ మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని చెబుతూ.. తిట్ల దండకాన్ని లంకించుకున్నారు. బీసీలు, సీనియర్లను కాదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తమ అనుకూలురకే టికెట్లు ఇచ్చుకోవడంతో ఉమ్మడి జిల్లా పార్టీలో అసమ్మతి తారస్థాయికి చేరింది. సోమవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ మూడో జాబితాలో అశ్వారావుపేట, వైరా, సత్తుపల్లి, ఇల్లెందు నియోజకవర్గాలకు అభ్యర్థుల పేర్లను కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడంతో టికెట్ రాని నేతలు ఆగ్రహంతో రగిలిపోయారు. అశ్వారావుపేట, కొత్తగూడెం, సత్తుపల్లి, ఇల్లెందు నియోజకవర్గాల్లో అసమ్మతి జ్వాలలు ఎగసిపడుతున్నాయి. కొత్తగూడెం టికెట్ ఆశించి భంగపడిన ఎడవల్లి కృష్ణ కాంగ్రెస్ రెబల్‌గా నామినేషన్ వేసేందుకు సిద్ధమయ్యారు. అక్కడ సీపీఐకి కేటాయించడంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అశ్వారావుపేట టికెట్ తనకు దక్కకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు హైదరాబాద్‌లో మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సత్తుపల్లి అసెంబ్లీ టికెట్ మానవతారాయ్‌కు కేటాయించకపోతే కాంగ్రెస్ రెబల్‌గా పోటీకి నిలుపుతామని ఆయన అభిమానులు ప్రకటించారు. మాజీ మంత్రి సంభానికి సత్తుపల్లి టికెట్ రాకపోవడంతో ఆయన అనుచరులు మూకుమ్మడి రాజీనామాలు చేశారు. వైరాలో అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్ పేరును ప్రకటించి ఆ తర్వాత నిలిపివేసినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అగాధంలో పడింది.

*- ఖమ్మం, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీలో కుతకుత



# హస్తంలో కుస్తీ

- టికెట్లు దక్కని అభ్యర్థులు, అనుచరుల ఆగ్రహం
- సీనియర్లు, బీసీలకు మొండి 'చేయి'
- కొత్తగూడెంలో రెబల్ అభ్యర్థిగా బరిలో ఉంటానని ఎడవల్లి ప్రకటన
- అశ్వారావుపేట టికెట్ దక్కని మాజీ ఎమ్మెల్యే తాటి.. మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక
- సత్తుపల్లిలో సంభాని వర్గీయుల మూకుమ్మడి రాజీనామా
- మానవతారాయ్ రెబల్‌గా నామినేషన్ వేస్తారని అభిమానుల ప్రకటన

IV లో..

అభివృద్ధిలో

# తెలంగాణ నంబర్ వన్

మరింత అభివృద్ధి కోసం మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలి
అన్నదాతల సంక్షేమానికి రూ.లక్ష కోట్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే..
13న దమ్మపేటలో ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయండి
విలేకరుల సమావేశంలో ఖమ్మం ఎంపీ నామా, ఎమ్మెల్యే మెచ్చా



మాట్లాడుతున్న ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, పక్కన ఎమ్మెల్యే మెచ్చా

8



మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరిప్రియానాయక్

సీఎం కేసీఆర్‌తోనే

## ఇల్లెందుకు గుర్తింపు

- మున్సిపాలిటీల అభివృద్ధిలో రెండుసార్లు ఫస్ట్ ర్యాంక్
- మిషన్ భగీరథతో వందేళ్లయినా తాగునీటి సమస్య రాదు..
- ఇల్లెందు పట్టణ అభివృద్ధికే రూ.315.10 కోట్ల నిధులు
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియానాయక్

8వ పేజీలో

## కలిసి పనిచేద్దాం.. విజయం సాధిద్దాం

- ఎమ్మెల్సీ తాతా మధు
- ఏజెన్సీలో బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లంతో కలిసి ప్రచారం
- వాడ వాడలా ఘనస్వాగతం పలికిన అడవి బిడ్డలు
- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

8వ పేజీలో



సత్యనారాయణపురంలో పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్సీ తాతా మధు, అభ్యర్థి తెల్లం